# NLU ప్రిఫరెన్స్ జాబితా.. ఎంచుకోండిలా..

**జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాల (NLUs) లో ప్రవేశానికి సిద్ధమవుతున్న విద్యార్థులు సరైన ప్రాధాన్య జాబితాను రూపొందించుకోవడం కీలకం. అదే న్యాయవాద వృత్తిలో రాణించడానికి దోహదపడుతుంది. కౌన్సెలింగ్ ప్రక్రియలో ముఖ్యమైన భాగమే 'ప్రిఫరెన్స్' ఎంపిక. ఈ మార్గదర్శకంలో NLUs అందించే కోర్సులను నాలుగు వర్గాలుగా విభజించాలి. వాటిని ర్యాంక్ చేయడానికి తగిన పద్ధతులు ఇతర విషయాలు సంక్షిప్తంగా..**

NLU ప్రిఫరెన్స్ జాబితా:
ఉత్తమ ఎంపికలకు మార్గదర్శిని

- గత వారం ప్రచురితమైన CLAT Counselling ప్రక్రియకు తరువాయి భాగం ఈ NLU ప్రిఫరెన్సు వివరణ.
- ఇది విశ్వవిద్యాలయాల కంటే అవి ఇచ్చే కోర్సులపై ఎక్కువ దృష్టి సారించడం ద్వారా వృత్తి ఆధారిత ఎంపికను నిర్ధారిస్తుంది. ఈ నాలుగు వర్గాలు గత సంవత్సరంలో వెలువడిన ఫలితాలు, వివిధ ర్యాంకుల విద్యార్థులు ఎంచుకున్న NLUలను, అక్కడ అందే విద్య, పోటీతత్వం, విద్యార్థుల అభిప్రాయం, భౌగోళిక ప్రాంతం, దగ్గరగా ఉన్న హైకోర్టులో అవకాశాలు, అన్నింటినీ నిశితంగా పరిశీలించిన వివరాలు నిపుణ పాఠకుల కోసం అందిస్తున్నాం.
- Tier 1 అంటే మంచి క్వాలిటీ, ఎక్కువ అవకాశాలను అందించడం. Tier 4 అంటే ఉన్న వాటిల్లో తక్కువ ప్రాధాన్యం లేదా తక్కువ సమాచారం ఉన్న NLU అని అర్థం చేసుకోవాలి.

**ప్రిఫరెన్స్ జాబితా విభజన**

- కోర్సు నాణ్యత, వృత్తి అవకాశాలు, సంస్థ ప్రతిష్ఠలను ఆధారంగా తీసుకుని జాబితా రూపొందించాం. విద్యార్థులు ఒకే వర్గంలో చిన్న మార్పులు చేయవచ్చు. కానీ వర్గాలు మార్పు చేయకుండా ఉండాలి.

**ప్రిఫరెన్స్ పెట్టేటప్పుడు కలిగే సాధారణ అపోహలు**

**1. డోమిసైల్**

- డోమిసైల్ అంటే మన నివాస రాష్ట్రం అని అనుకోవాలి. ప్రతి NLU కూడా అది ఉన్న రాష్ట్రంలోని స్థానిక విద్యార్థులకు కొన్ని సీట్లను కేటాయిస్తుంది. కాబట్టి ఆయా రాష్ట్రాల్లోని విద్యార్థులకు వారి స్థానిక NLUలో సీట్లు పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.
- విద్యార్థులు ప్రిఫరెన్స్ పెట్టేటప్పుడు తమ డోమిసైల్ స్థితి ప్రవేశ అవకాశాలను ప్రభావితం చేస్తుందని భావించొద్దు. ప్రవేశ ర్యాంకు, వర్గంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి డోమిసైల్ ఉందనుకొని ప్రిఫరెన్స్ మార్చకూడదు.

**ఉదా:** ఒక విద్యార్థికి జాతీయ స్థాయిలో 120వ ర్యాంకు వచ్చినప్పుడు మొదటి రెండు స్థానాల్లో ఉన్న NLU అంటే బెంగుళూరు, హైదరాబాద్‌లో అతనికి సీటు వచ్చే అవకాశాలు ఉంటాయి. కానీ అతడు ఆంధ్రప్రదేశ్ స్థానిక విద్యార్థి కాబట్టి మొదటగా విశాఖపట్నంలోని NLUకి ప్రిఫరెన్సులు పెట్టుకుని.. తరువాతి వరుసలో బెంగుళూరు పెట్టుకుంటే వచ్చిన ర్యాంకుకు విశాఖపట్నంలో సీటు వస్తుంది. కానీ బెంగుళూరులో రాదు. ఎందుకంటే అతడు మొదటగా ఎంచుకున్నది విశాఖపట్నం కాబట్టి. ప్రిఫరెన్స్ ఎప్పుడైనా డోమిసైల్ ఆధారంగా కాకుండా చేరాలనుకున్న NLUకి ఇవ్వాలి.

| SLNo. | NLU Tier |
|---|---|
| 1. | NLSIU, (Bengaluru 1) |
| 2. | NALSAR,(Hyderabad 1) |
| 3. | WBNUJS,(Kolkata 1) |
| 4. | WBNUJS,(Kolkata) |
| | B.SC.LLB. (Hons.) [Criminology and Forensic] 1 |
| 5. | NLU, (Jodhpur2) |
| 6. | NLIU, Bopal-B.A.LL.B(Hons.) |
| 7. | NLIU, Bhopal- B.SC.LLB (Hons.) [Cyber Security]2 |
| 8. | GNLU (Gandhinagar2) |
| 9. | MNLU (Mumbai 2) |
| 10. | HNLU (Raipur 2) |
| 11 | RMLNLU (Lucknow 2) |
| 12. | RGNLU (Punjab 2) |
| 13. | NLUO (Odisha 3) |
| 14. | GNLU (Silvasa 3) |
| 15. | NUSRL (Ranchi 3) |
| 16. | NUALS (Kochi 3) |
| 17. | CNLU (Patna-B.B.A LL.B (Hons) 3 |
| 18. | DSNLU (Visakhapatnam 3) |
| 19. | TNNLU (Tiruchirappalli-B.A LL.B(Hons.) 3 |
| 20. | TNNLU (Tiruchirappalli-B.Com.LL.B(Hons)3 |
| 21. | MNLU Nagpur-B.A LL.B (Hons) 4 |
| 22. | MNLU Nagpur-B.B.A LL.B(Honors) 4 |
| 23. | MNLU Nagpur-B.A.LL.B-Adjudication Course 4 |
| 24. | MNLU Aurangabad-B.A.LL.B(Hons) 4 |
| 25. | MNLU Aurangabad-B.B.A.LL.B(Hons) 4 |
| 26. | NLUJA (Assam 4) |
| 27 | IIULER (Goa 4) |
| 28. | HPNLU Shimla-B.A.LL.B(Hons) 4 |
| 29. | HPNLU Shimla-B.B.A.LL.B(Hons) 4 |
| 30 | MPDNLU (Jabalpur 4) |
| 31. | DBRANLU (Sonepat 4) |
| 32. | NLUT (Agartala 4) |

CLAT 2025 ప్రత్యేకం



**2. ర్యాంకింగ్ ఆందోళన**

- ఉత్తమ అవకాశాల కోసం ప్రాధాన్య క్రమాన్ని మారిస్తే అవకాశాలు పెరుగుతాయనుకోవడం పొరపాటు. ప్రవేశాలు కేవలం ప్రతిభపై ఆధారపడతాయి. పైన చెప్పిన ఉదాహరణ ఇక్కడ కూడా ఉపయోగపడుతుంది.

**3. ప్రిఫరెన్స్ జాబితాను ఎలా సవరించాలి**

- పైన చెప్పిన ప్రిఫరెన్స్ అందరికీ సమానంగా ఉపయోగపడుతుంది. ఇంకా నిశితంగా చూస్తే మనం భవిష్యత్తులో ఏం చదవాలి, ఏ ఉద్యోగం చేయాలి, ఎటువంటి పదవిలో ఉండాలి.. అనే వాటిని దృష్టిలో పెట్టుకొని కింది సవరణలు చేసుకోవచ్చు. ర్యాంక్ కార్డులో ర్యాంక్, ఉన్న సీట్లు, ప్రిఫరెన్స్ ఆర్డర్ బట్టి సీట్ వచ్చే అవకాశం ఉంటుంది.

**ప్రాంతీయ ప్రాధాన్యతలు**

- ప్రాంతం, భాష, సాంస్కృతిక అనుకూలత వంటి అంశాలపై ఆధారపడి ఒకే Tier లో మార్పులు చేయవచ్చు. మీ స్వస్థలానికి చాలా దూరం, తల్లిదండ్రులు అక్కడికి పంపించరు అనుకున్నప్పుడు అవి వెనక్కి పెట్టుకోవడం వంటివి.

**ఉదాహరణ:** దక్షిణ భారతదేశానికి చెందిన విద్యార్థులు NLSIU బెంగళూరు, NALSAR హైదరాబాద్, లేదా NLU ఒడిశాను ఉత్తర ప్రాంత NLUs కంటే ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలి.

**వృత్తి లక్ష్యాలు**

- భవిష్యత్ న్యాయవాద వృత్తి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకుని ప్రిఫరెన్స్ జాబితాను సవరించండి.

**UPSCకి సిద్ధమయ్యే అభ్యర్థులు:** NLSIU బెంగళూరు, NALSAR హైదరాబాద్, లేదా NLUD ఢిల్లీ వంటి సాంస్కృతిక శోధనలపై దృష్టి సారించే NLUs ఎంచుకోండి. (NLU ఢిల్లీ AILET ప్రవేశ పరీక్షతో అడ్మిషన్స్ తీసుకుంటుంది)

**లిటిగేషన్ ఆసక్తి కలవారు:** కోర్టుల సమీపంలో ఉన్న NLUs ప్రాధాన్యం ఇవ్వాలి.
**ఉదా:** NLUD ఢిల్లీ (సుప్రీంకోర్టు), NLU జోధ్‌పూర్ (రాజస్థాన్ హైకోర్టు), WBNUJS కోల్‌కతా (కలకత్తా హైకోర్టు).

**న్యాయస్థాన అభ్యర్థులు:** ప్రత్యేక న్యాయ కోర్సులు లేదా రాష్ట్ర న్యాయ పరీక్షకు సహకరించే కోర్సులు ఉన్న NLUs ఎంచుకోవాలి.

**కార్పొరేట్ ఆసక్తి కలవారు:** పర్యావరణ అనుభవం, పరిశ్రమ సంబంధాలున్న NLUs ఎంచుకోవాలి.

**ముగింపు**

- మీ ప్రిఫరెన్స్ జాబితాను వ్యక్తిగత ప్రాధాన్యతలు, వృత్తి లక్ష్యాలు, భౌగోళిక అభిరుచులను పరిగణలోకి తీసుకుని సవరించాలి. సమర్థమైన ప్రాధాన్య క్రమం న్యాయ విద్య అనుభవాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. NLU ఫీజు వివరాల కోసం వాటి వెబ్‌సైట్‌ను చూసుకోవాలి. అన్నిట్లో ఒకేరకంగా ఫీజు ఉండే అవకాశం లేదు.

**గమనిక:** పై విషయాలు రచయిత అభిప్రాయం మేరకు మాత్రమే.

Sirisha Reddy
Director - Academics
Abhyaas Edu Technologies
+91 9849733780
+91 9949757235
www.lawprep.in



## జాతీయ కమిషన్లు-వివరాలు

- 1978లో బోలా పాశ్వాన్ శాస్త్రి అధ్యక్షతన మొదటిసారి జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటయ్యింది.
- 1990లో 65వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు. (ప్రకరణ 338)
- షెడ్యూల్డ్ కులాలు అనే పదాన్ని మొదటగా వాడింది సైమన్ కమిషన్
- 2003లో 89వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్టీ కమిషన్‌ను వేరు చేశారు. దీని కోసం రాజ్యాంగంలో ప్రకరణ 338ఏ ను కలిపారు.
- వీటి నిర్మాణం, విధులు ఒకే విధంగా ఉంటాయి.
- ఈ కమిషన్లలో చైర్మన్, వైస్ చైర్మన్, ముగ్గురు సభ్యులు ఉంటారు. వీరందరిని రాష్ట్రపతి 3 సంవత్సరాల కాలానికి నియమిస్తారు. చైర్మన్, వైస్ చైర్మన్ రెండు పర్యాయాల కంటే ఎక్కువ కాలం పనిచేయడానికి అనర్హులు.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ చేయించి రాష్ట్రపతి తొలగిస్తారు.
- ఈ కమిషన్‌కు సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయి.
- మొదటి ఎస్సీ కమిషన్ చైర్మన్ – రామ్‌దన్
- మొదటి ఎస్టీ కమిషన్ చైర్మన్ – కున్వర్‌సింగ్

**మైనారిటీ కమిషన్**

- 1978లో పార్లమెంట్ చట్టం ద్వారా జాతీయ మైనారిటీ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.
- ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్, ఐదుగురు ఇతర సభ్యులు ఉంటారు. వీరందరిని రాష్ట్రపతి 3 సంవత్సరాల కాలానికి నియమిస్తారు. అలాగే రాష్ట్రపతే తొలగిస్తారు.
- మైనారిటీ స్థితిగతులపై నివేదికలు ఇస్తుంది.
- మొదటి చైర్మన్ – సర్దార్ అలీఖాన్

**మహిళా కమిషన్**

- 1992లో పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పాటయ్యింది. ఇందులో చైర్‌పర్సన్, ఐదుగురు సభ్యులు ఉంటారు. వీరందరిని కేంద్ర ప్రభుత్వం 3 సంవత్సరాల కాలానికి నియమిస్తుంది. రాష్ట్రపతే తొలగిస్తారు.
- మహిళా హక్కుల ఉల్లంఘన, రక్షణ, సంక్షేమంపై సిఫారసులు చేస్తుంది.
- మొదటి అధ్యక్షురాలు – జయంతి పట్నాయక్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐఎస్‌టీలో...

**ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌టీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ఇంజినీర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 5
- **వెబ్‌సైట్:** https://www.iist.ac.in

### ఎన్‌డీఏలో...

**త్రివిధ దళాల్లో వివిధ ఖాళీల భర్తీకి నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ అండ్ నేవల్ అకాడమీ (ఎన్‌డీఏ) ఎగ్జామినేషన్ నోటిఫికేషన్‌ను యూపీఎస్సీ విడుదల చేసింది.**

- యూపీఎస్సీ–ఎన్‌డీఏ&ఎన్‌ఏ ఎగ్జామినేషన్ (1)–2025
- **మొత్తం ఖాళీలు:** 406
- **అర్హతలు:** ఇంటర్ (మ్యాథ్స్, ఫిజిక్స్)/ ఇంటర్ ఏదైనా గ్రూప్‌లో ఉత్తీర్ణత. దీనితో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు ఉండాలి. ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాయనున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

### కంపెనీ సెక్రటరీ పోస్టులు..

**ఢిల్లీలోని నేషనల్ హైవే లాజిస్టిక్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** కంపెనీ సెక్రటరీ
- **అర్హతలు:** డిగ్రీ, సీఏ, సీఎంఏ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** https://nhlml.org


పోటీ పరీక్షల ప్రత్యేకం

- బయాలజీ, చరిత్రబిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# జీవవైవిధ్య సంరక్షణకు పార్లమెంటు చట్టం చేసిన సంవత్సరం?

పోటీ పరీక్షల ప్రత్యేకం

**పాలిటీ**



51. భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొదటి రాష్ట్రం ఏది?
1. ఆంధ్ర 2. మధ్యప్రదేశ్
3. కర్ణాటక 4. తమిళనాడు

52. కింది ప్రకటనలను గమనించండి?
1. బీహార్ నుంచి జార్ఖండ్ ఏర్పడింది
2. 2000లో బీహార్ విభజన
సరైన స్టేట్‌మెంట్ ఎన్నుకోండి.
1. 1 2. 2 3. 1 & 2
4. పైవేవి కావు

53. కాల క్రమానుసారం అమర్చండి?
1. ఫజల్ అలీ కమిషన్
2. 29వ రాష్ట్రంగా తెలంగాణ
3. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు
4. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం
1. 3, 1, 4, 2 2. 3, 4, 1, 2
3. 4, 3, 1, 2 4. 4, 1, 3, 2

54. సరైన జతను గుర్తించండి?
1. 1975లో సిక్కిం– భారత అంతర్భాగం
2. NEFA నార్త్ వెస్టర్న్ ఫ్రాంటియర్ ఏజెన్సీ– ఉత్తర ప్రదేశ్
1. 1 సరైనది 2. రెండూ సరైనవి
3. 2 సరైంది 4. ఏవీ కావు

55. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ తర్వాత 22వ రాష్ట్రంగా ఏర్పడిన రాష్ట్రం?
1. నాగాలాండ్ 2. మహారాష్ట్ర
3. ఆంధ్రప్రదేశ్ 4. సిక్కిం

56. గోవా భారతదేశంలో విలీనం అయిన సంవత్సరం?
1. 1978 2. 1960
3.1961 4. 1962

57. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ రాష్ట్రాన్ని విభజించారు?
1. మధ్యప్రదేశ్ 2. ఛత్తీస్‌గఢ్
3. బీహార్ 4. ఒడిశా

58. రాష్ట్రాల ఏర్పాటు కాలక్రమానుసారం అమర్చండి?
1. గోవా 2. ఛత్తీస్‌గఢ్
3. గుజరాత్ 4. హర్యానా
1. 3, 4, 1, 2 2. 3, 4, 2, 1
3. 4, 3, 2, 1 4. 1, 2, 3, 4

59. గోవాకు రాష్ట్ర హోదా ప్రదానం చేసిన సంవత్సరం?
1. 1987 2. 1961
3. 1966 4. 1960

60. జతపరచండి.
ఎ. అధికరణ 324 — 1. విధులు
బి. అధికరణ 51 ఎ — 2. అత్యవసర నిబంధనలు
సి. అధికరణ 370 — 3. జమ్మూ కశ్మీర్
డి. అధికరణ 356 — 4. ఎన్నికల సంఘం
1. ఎ–4, బి–1, సి–3, డి–2
2. ఎ–4, బి–1, సి–2, డి–3
3. ఎ–1, బి–2, సి–3, డి–4
4. ఎ–3, బి–2, సి–4, డి–1

61. కింది వాటిని జత చేయండి?
1. ప్రజా ప్రాతినిధ్య చట్టం– — ఎ. 2005
2. సమాచార హక్కు చట్టం — బి. 1951
3. భారత శిక్షాస్మృతి – — సి. 1860
4. అవినీతి నిరోధక చట్టం — డి. 1988
1. ఎ–2, బి–1, సి–3, డి–4
2. ఎ–1, బి–2, సి–3, డి–4
3. ఎ–3, బి–2, సి–4, డి–1
4. ఎ–2, బి–1, సి–4, డి–3

62. సరైన జతను గుర్తించండి?
1. పర్యావరణ పరిరక్షణ చట్టం – 1986
2. వన్యప్రాణి సంరక్షణ చట్టం– 1972
1. రెండూ సరైనవి 2. రెండూ తప్పు
3. 1 సరైనది 4. 2 సరైనది

63. కింది చట్టాలను జతపరచండి.
ఎ. వినియోగదారుల రక్షణ చట్టం — 1. 2005
బి. గృహ హింస నిషేధచట్టం — 2. 1986
సి. బాల న్యాయ చట్టం — 3. 1989
డి. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ నిషేధ చట్టం — 4. 2015
1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–2, బి–1, సి–4, డి–3
3. ఎ–2, బి–4, సి–3, డి–1
4. ఎ–3, బి–1, సి–4, డి–2

64. కింది వాటిని జతపరచండి.
ఎ. సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం — 1. 2013
బి. వరకట్నం — 2. 1958
సి. లోక్‌పాల్ — 3. 2006
డి. అటవీ హక్కులు — 4. 1961
1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–2, బి–3, సి–1, డి–4
3. ఎ–4, బి–2, సి–3, డి–1
4. ఎ–2, బి–4, సి–1, డి–3

65. సంక్షేమ రాజ్యం అనే సిద్ధాంతం దేన్ని సూచిస్తుంది?
1. కనీస ప్రభుత్వ జోక్యం 2. సామాజిక ఆర్థిక వృద్ధి అభివృద్ధి
3. నిరంకుశ నియంత్రణ 4. సంపూర్ణ స్వేచ్ఛ

66. భారతీయ రాజకీయాల్లో ప్రాథమిక నిర్మాణ సిద్ధాంతం ఏ సందర్భంలో స్థాపించబడింది?
1. గోలక్ నాథ్ కేసు
2. మినర్వామిల్స్ కేసు
3. ఇందిరాగాంధీ వర్సెస్ రాజ్ నారాయణ్ కేసు
4. కేశవానంద భారతి కేసు

67. కింది వాటిని సరిపోల్చండి.
ఎ. సార్వభౌమాధికారం — 1. అన్ని మతాలు సమానం
బి. సామ్యవాదం — 2. రాష్ట్రపతి
సి. లౌకిక — 3. సంపద పంపిణీ
డి. గణతంత్ర — 4. సర్వోన్నత అధికారం
1. ఎ–4, బి–3, సి–1, డి–2 2. ఎ–3, బి–4, సి–2, డి–1
3. ఎ–2, బి–1, సి–3, డి–4 4. ఎ–1, బి–2, సి–4, డి–3

68. కింది ప్రకటనలను జత చేయండి.
1. సామ్యవాదం 2. లౌకిక వాదం
3. సమగ్రత 4. సార్వభౌమాధికారం
పై ప్రకటనల్లో రాజ్యాంగ సవరణ ద్వారా జోడించబడినవి ఎన్నుకోండి
1. 1, 2 2. 1, 2, 3 3. 1, 3 4. 1, 4 5. పైవన్నీ

69. కేసులు వెలువడిన సంవత్సరాలను జతపరచండి.
ఎ. కేశవానంద భారతి కేసు — 1. 1967
బి. మినర్వామిల్స్ — 2. 1980
సి. గోలక్‌నాథ్ — 3. 1973
డి. మేనకా గాంధి — 4. 1978
1. ఎ–3, బి–2, సి–1, డి–4
2. ఎ–2, బి–3, సి–1, డి–4
3. ఎ–1, బి–2, సి–3, డి–4
4. ఎ–4, బి–3, సి–1, డి–2

70. కింది వాటిని జతపరచండి.
ఎ. ఎస్.ఆర్ బొమ్మై కేసు — 1. 1951
బి. శంకరీ ప్రసాద్ కేసు — 2. 1994
సి. నల్సా కేసు — 3. 2014
1. ఎ–2, బి–1, సి–3
2. ఎ–1, బి–2, సి–3
3. ఎ–3, బి–1, సి–2
4. ఎ–1, బి–3, సి–2

71. కింది పర్యావరణ చట్టాలను జతపరచండి.
ఎ. వాయు కాలుష్య చట్టం — 1. 1980
బి. అటవీ సంరక్షణ చట్టం — 2. 1981
1. ఎ–2, బి–1 2. ఎ–1, బి–2

72. జీవ వైవిధ్య సంరక్షణ కోసం ఏ సంవత్సరంలో భారత పార్లమెంట్ చట్టాన్ని చేసింది?
1. 2001 2. 2002
3. 2000 4. 2005

73. కింది చట్టాలను పరిశీలించి సరికాని దాన్ని గుర్తించండి?
1. పోటీ చట్టం 2002 2. జీఎస్‌టీ చట్టం 2016
3. కంపెనీల చట్టం 2013 4. వినియోగదారు రక్షణ చట్టం 2019

74. ఆర్థిక చట్టాలు, సంవత్సరాలు..
1. దివాలా కోడ్ – 2016
2. FEMA చట్టం– 1999
3. బ్యాంకింగ్ నిర్వహణ చట్టం 1934
4. పారిశ్రామిక వివాదాల చట్టం– 1947

75. కింది చట్టాలను జత చేయండి?
ఎ. 1989 — 1. ఎస్సీ/ఎస్టీ
బి. 2009 — 2. మహిళలు
సి. 1961 — 3. పిల్లలు/పిల్లల విద్య
1. ఎ–1, బి–3, సి–2
2. ఎ–2, బి–1, సి–3
3. ఎ–3, బి–2, సి–1
4. ఎ–1, బి–2, సి–3

76. బాల్య వివాహాల నిరోధ చట్టం ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1. 2001 2. 1920 3. 1929 4. 1956

77. కింది చట్టాలను జత చేయండి.
ఎ. భారత శిక్షాస్మృతి — 1. 1872
బి. సాక్ష్యాధారాల చట్టం — 2. 1872
సి. భారత పోలీస్ చట్టం — 3. 1861
డి. భారత కాంట్రాక్టు చట్టం — 4. 1860
1. ఎ–4, బి–1, సి–3, డి–2
2. ఎ–1, బి–2, సి–3, డి–4
3. ఎ–2, బి–1, సి–4, డి–3
4. ఎ–3, బి–1, సి–2, డి–4

78. బ్రిటిష్ చట్టాలు వాటి ఉద్దేశం?
ఎ. 1878 వెర్నాక్యులర్ ప్రెస్ చట్టం — ఎ. పత్రికల నిర్బంధం
బి. 1878 ఆయుధాల చట్టం — బి. భారతీయలపై ఆంక్షలు
సి. 1935 భారత ప్రభుత్వ చట్టం — సి. స్వయం ప్రతిపత్తి
డి. 1919 రౌలత్ చట్టం — డి. విచారణ లేకుండా నిర్బంధం
1. ఎ–1, బి–2, సి–3, డి–4 2. ఎ–2, బి–1, సి–4, డి–3
3. ఎ–3, బి–4, సి–2, డి–1 4. ఎ–4, బి–3, సి–2, డి–1

79. బ్రిటిష్ కాలం నాటి చట్టాలు వాటి ప్రాథమిక లక్ష్యాలను సరిపోల్చండి.
ఎ. 1773 నియంత్రణ చట్టం — 1. క్రైస్తవ మిషనరీలు
బి. చార్టర్ చట్టం 1813 — 2. కంపెనీ అధికారాల నియంత్రణ
సి. పిట్స్ ఇండియా చట్టం 1784 — 3. ప్రావిన్స్‌లో డయార్కి
డి. 1919 భారత ప్రభుత్వ చట్టం — 4. భారతదేశంలో ద్వంద్వ ప్రభుత్వం
1. ఎ–1, బి–2, సి–3, డి–4 2. ఎ–2, బి–1, సి–4, డి–3
3. ఎ–2, బి–1, సి–3, డి–4 4. ఎ–3, బి–1, సి–2, డి–4

80. రాజ్యాంగ సవరణలు వాటి ప్రాముఖ్యతను జతపరచండి.
ఎ. 42–1976 — 1. 21 నుంచి 18కి ఓటింగ్ వయస్సు తగ్గింపు
బి. 44–1978 — 2. ప్రవేశిక సవరణ
సి. 61–1989 — 3. ఆస్తి హక్కు తొలగింపు
డి. 73–1992 — 4. పంచాయతీలు
1. ఎ–2, బి–3, సి–1, డి–4 2. ఎ–1, బి–2, సి–3, డి–4
3. ఎ–3, బి–4, సి–2, డి–1 4. ఎ–4, బి–3, సి–2, డి–1

81. రాజ్యాంగ సవరణలు, జరిగిన సంవత్సరాలు...
ఎ. మొదటి సవరణ — 1. 1950
బి. 73వ సవరణ — 2. 1990
సి. 44 సవరణ — 3. 1980
డి. 42 సవరణ — 4. 1960
పై జతల్లో సరికాని జత/జతలు?
1. ఎ, బి 2. సి, డి
3. బి, సి 4. ఎ, డి

82. కింది చట్టాలను కాలక్రమానుసారం అమర్చండి.
ఎ. ఇలర్ట్ బిల్లు
బి. భారత ప్రభుత్వ చట్టం 1858
సి. వెర్నాక్యులర్ ప్రెస్ చట్టం
1. ఎ, బి, సి 2. బి, ఎ, సి
3. బి, సి, ఎ 4. సి, ఎ, బి

ఆర్. అనిల్ నాయక్
విషయనిపుణులు
పాలిటీ
ఫోన్ :8247106807



**సమాధానలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 51. 1 | 52. | 53. 1 | 54. 1 | 55. 4 | 56. 3 | 57. 1 |
| 58. 1 | 59. 1 | 60. 1 | 61. 1 | 62. 1 | 63. 2 | 64. 4 |
| 65. 2 | 66. 4 | 67. 1 | 68. 2 | 69. 1 | 70. 1 | 71. 1 |
| 72. 2 | 73. 2 | 74. 3 | 75.1 | 76. 3 | 77. 1 | 78. 1 |
| 79. 2 | 80.1 | 81. 2 | 82.3 | | | |